
మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 127 | కర్నూలు | మంగళవారం జూన్ 03, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని అమిత్ షా, చంద్రబాబు




న్యూఢిల్లీ,జూన్2( : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

**కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు**
**మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం**
**ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది**
**పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ**
**కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి,జూన్2 : పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు



ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

## తెలంగాణ..కోటి రతనాల వీణ

### శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,జూన్2( ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు- దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

**12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు**
**మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా**
**పండించిన రైతుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం**
**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

విజయవాడ,జూన్2( : పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు-చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ



సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు.

## రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

### 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

అమరావతి,జూన్2 : రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

**అరుణాచలంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాలు ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

అరుణాచల, జూన్ 02(శ్రీచక్ర): ఆర్యవైశ్యులకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. సోమవారం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి దంపతులు అరుణాచల స్వామి, అపీత కుచాంబ దేవి దర్శనం చేసుకున్నారు. అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆ తర్వాత వాసవీ నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అరుణాచలం లాంటి గొప్ప పుణ్యక్షేత్రంలో వాసవీ అమ్మవారి నిత్య అన్నదాన ట్రస్టు భవనాలను ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామి అమ్మవార్లను మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందువరుసలోనే ఉంటారన్నారు. ఆపద సమయాల్లో ప్రజలకు అండగా ఉండేందుకు ఆర్యవైశ్య సంఘాలన్నీ ముందుకొస్తాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో సైతం ఆర్యవైశ్యులు రాణించాల్సిన అవసరం





ఉందన్నారు. దీనివల్ల ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి టి.జి భరత్ అన్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఎక్కడకు వెళ్లినా ఆర్యవైశ్యులంటే దివంగత నాయకులు రోశయ్య తర్వాత తన తండ్రి టి.జి వెంకటేష్ గుర్తొస్తారన్నారు. రోశయ్య సైతం ఆర్యవైశ్యుల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత టి.జి వెంకటేష్‌పై పెట్టారని ఆయన గుర్తుచేశారు. ఎంతో విలువైన ఆర్యవైశ్యుల భూములు కబ్జాలకు గురవ్వకుండా తన తండ్రి టి.జి వెంకటేష్ కాపాడారని తెలిపారు. ఆర్యవైశ్యులు ఎక్కడున్నా వారికి ఏ కష్టమొచ్చినా తన తండ్రితో పాటు తాను కూడా అండగా ఉంటానని మంత్రి టి.జి భరత్ హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదన్నారు. ప్రజాసేవ చేస్తున్నందుకే ఆ దేవుని ఆశీస్సులు తమపై ఉన్నాయని తాను నమ్ముతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అరుణాచలంలో ఆర్యవైశ్యుల నిత్య అన్నదాన ట్రస్టు భవనాలు ఎంతో బాగున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్త, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, వాసవీ సత్ర సమూదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘాల అధ్యక్షుడు శభరీష్, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలన

**ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు**
**అక్రమ కేసులతో భయభ్రాంతులు సృష్టించే యత్నం**
**రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీసు వ్యవస్థ దుర్వినయోగం**
**నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్టులు దారుణం**
**నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల**

గుంటూరు,జూన్2 : ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్టులు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు.

# సంపాదకీయం

## విద్యారంగ పటిష్టత..నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూన్ 02(శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు. 2) కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్ కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు. 3) కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు. 4) చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు. 5) నా భర్త చనిపోయిన తర్వాత అత్త, మామలు నా పుట్టింటి వారు ఇచ్చిన బంగారు ఆభరణాలు, నా భర్త ఆస్తి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిల్లల భవిష్యత్తు గురించి , నా జీవనాధారం గురించి ఆలోచించి న్యాయం చేయాలని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన ఎస్. మౌలాబి ఫిర్యాదు చేశారు. 6) విడాకులు ఇవ్వకుండానే మొదటి భర్త కు విడాకులు ఇచ్చినానని చెప్పి , నన్ను పెళ్లి చేసుకొని నా డబ్బులు, బంగారం తీసుకొని నన్ను మోసం చేసి న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, వెంకాయ పల్లె గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.7) కర్నూలు శర్వన్ రియల్ ఎస్టేట్ కు చెందిన ఇషాద్ ఆదిత్య నగర్ లో ప్లాట్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని రూ. 5 లక్షల 50 వేలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన మంజుల ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్ నామకరణం పట్ల హర్షం

## ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి కి వినతి



కల్లూరు, జూన్ 02(శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని ఉల్చాల రోడ్డులోని వై-జంక్షన్‌ను ×"చత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్"×గా మున్సిపల్ కౌన్సిల్ ద్వారా నామకరణం చేయడం పట్ల మరాఠా సేవా సమితి, హిందూ ధర్మరక్షకులు, మరియు ధార్మిక సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితా రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఈ వై-జంక్షన్ ప్రాంతం పాణ్యం నియోజకవర్గానికి చెందిన వార్డులో ఉండటం గర్వకారణంగా ఉందని, సంబంధిత ప్రజాప్రతినిధులతో, అధికారులతో మాట్లాడి చత్రపతి శివాజీ సర్కిల్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. చత్రపతి శివాజీ మహారాజ్ గారి స్ఫూర్తిని ప్రజల్లో అలవరచే క్రమంలో, శివాజీ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 19, 2026) నాటికి శాశ్వత విగ్రహాన్ని ప్రతిష్టించాలనే సంకల్పంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్నీ కర్నూల్ ప్రజలందరికీ భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా ప్రారంభించాలని సన్నహాలు చేస్తున్నామని హిందూ ధర్మ రక్షకులు శివ ప్రసాద్, మధు వాల్మీకిలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్లో నామకరణం చేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్ కు మున్సిపల్ స్థాయిలో విద్యుత్, తాగునీరు, పచ్చదనం, లైటింగ్, ప్రహరీ గోడ వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన మద్దతు అందించాలని కోరుతూ, పాణ్యం శాసన సభ్యురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి గారికి మరాఠా సేవా సమితి, హిందూ ధర్మ రక్షకులు తరఫున వినతిపత్రం సమర్పించామని మరాఠా సేవా సమితి నాయకులు బాలాజీ రావు, గంగారాం లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలికి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహూకరించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరాఠా సేవా సమితి సభ్యులు, హిందూ ధర్మరక్షకులు, మరియు ఇతర ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా శివాజీ సర్కిల్‌ను అభివృద్ధి చేసి, ఈ ప్రదేశాన్ని దేశభక్తి, ధైర్యం, సమైక్యతకు ప్రతీకగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఒక ఘనమైన అడుగుగా నిలుస్తుందని కమిటీ అభిప్రాయపడింది. ఈ వినతి పత్రం సమర్పించే కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షకులు, బజరంగ్ దళ్, మరాఠా సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుకు సబ్సిడీలకన్నా గిట్టుబాటు ధర లభిస్తే వ్యవసాయం అభివృద్ధి :పద్మశ్రీ గరికపాటి నరసింహారావు





కర్నూలు, జూన్ 2(శ్రీచక్ర): దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోవడానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడానికి ప్రథమ కారణమని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు తెలిపారు సోమవారం సాయంత్రం టీజీవి కళాక్షేత్రంలో రైతు చైతన్య సదస్సు జరిగింది ఈ సదస్సును మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గరికపాటి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు సభ ప్రారంభంలో టీజీ వెంకటేష్ టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య గరికపాటి సత్కరించారు అనంతరం ఆయన రైతుల నిర్దేశించి ప్రసంగించారు నేడు రియల్ ఎస్టేట్ ద్వారా వ్యవసాయ భూమి తగ్గిపోయిందని రైతులకు ఆదాయం లేదన్నారు స్మార్ట్ ఫోన్లు జీవితాలను నాశనం చేస్తున్నాను తెలిపారు రుణమాఫీ కన్నా గిట్టుబాటు ధర రైతులు నిర్ణయించాలన్నారు రైతు అనేది నేడు కోడిగట్టుతుందన్నారు వ్యవసాయం బాగుంటే దుర్భిక్షం కరువు ఉండదన్నారు పంట చేలు రొయ్యల చెరువుగా చేపల చెరువుగా మారిపోవటం పల్లెటూరు పట్టణీకరణ చెందటం లేచాభివృద్ధికి తగదన్నారు వ్యవసాయం తగ్గడంతో ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న పరిస్థితి వస్తుందన్నారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు విత్తన పరీక్ష భూశాల పరీక్ష సీసీ కెమెరాలు వరదలు కరువులను సూచిస్తున్నారు పొలాన్ని అమ్మవద్దు నమ్ముకోండి అని తెలిపారు ప్రారంభంలో పద్మశ్రీ వెంకటరెడ్డి బొల్లవరం వీర రాఘవరెడ్డి వారితో పాటు అధ్యక్షులు పాల్గొన్నారు రైతులు హాజరైన ఈ సభకు గరికపాటి రైతుల చైతన్య సదస్సుగా మార్చి ఆధ్యాత్మిక ప్రసంగాన్ని జోడించి మాట్లాడారు.

# రామచంద్రపురం పట్టణంలో మలేరియా మాసోత్సవాల ర్యాలీ.

రామచంద్రపురం, జూన్ 2 (శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణంలో కోట హరిజన పేట, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మలేరియా నివారణ మాసోత్సవాలు సంబంధిత అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ జూన్ 1 తేదీ నుండి 30 తేదీ వరకు మలేరియా, దోమల ద్వారా సంభవించే డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులు సంభవించకుండా తీసుకునే చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఏ ప్రాంతంలో ఈ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయో అక్కడ ముందుగానే పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సు చేపట్టడం వలన వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చునని తెలిపారు. అలాగే డాక్టర్ హేమ సుధీర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల అంతం మన చేతుల్లో ఉందని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత చేపట్టాలని ఈసంధర్బంగా సూచించారు. జి కమల్ శేషు డివిజన్ సూపర్వైజర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను గుర్తించుటకు అర్బన్ మరియు రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉన్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సత్యనారాయణ , సూపర్వైజర్ బి మరియమ్మ ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ మఠంలో తెలంగాణ డిసీపీ



మంత్రాలయం, జూన్ 2,(శ్రీచక్ర) :మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శించుకునేందుకు తెలంగాణ డీసీపీ పద్మజ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం వచ్చారు. వీరిని వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అబౌడీ హోటల్ లో మర్యా దపూర్వకంగా కలిసి వారితో పాటు గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మఠం లో జరిగే రథోత్సవాలను తిలకించారు. డీసీపీ పద్మజ మేడమ్ దంపతులకు వై. ప్రదీప్ రెడ్డి శాలువ కప్పి, శ్రీ రాఘవేంద్ర స్వామి చిత్రపటం అందజేసి సన్మానించారు.

## ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా రేషన్ షాపులు ప్రారంభ పండుగలు చేసుకోవడం విడ్డూరంవైసీపీ మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి వెల్లడి



కోట జూన్ 2 (శ్రీ చక్ర) :టీడీపీ కూటమి ప్రభుత్వం పాత పద్దతిలోనే రేషన్ షాపులను పునరుద్దరణ చేశారు.కానీ ఈ రేషన్ షాపులను ప్రారంభించడానికి నాయకులు పండుగ వాతావరణం లాగా ఆర్భాటాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఇంటి వద్దకే వాహనాల ద్వారా రేషన్ సరుకులు అందించే విధానం కాకుండా రేషన్ షాపులను పాత విధానం ద్వారా ప్రజలను రేషన్ షాపులకు వెళ్లి సరుకులను తీసుకోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. రేషన్ షాపులపై ప్రజాభిప్రాయాలను తెలుసుకోకుండా రేషన్ షాపుల ప్రారంబాలను పండుగ వాతావరణం లాగా చేసుకో వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు రేషన్ షాప్ కి వెళ్లి సరుకులు తీసుకోవాలంటే నానా రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పట్టాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో రేషన్ సరుకులను ఇంటికెళ్లి అందించే ప్రక్రియను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం హాస్యాస్పదం వెన్నుపోటు దిన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కోట జూన్ 2 (శ్రీ చక్ర) : వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 4వ తేదీన తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని గూడూరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరీగ. మురళీధర్ పిలుపునిచ్చారు.అందులో భాగంగా కోట,వాకాడు,చిట్టమూరు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో విద్యానగర్ లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేరిగ.మురళీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన క్రమంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీల అమలు జరుపకపోవడంతో వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లుగా మేరిగా మురళీధర్ చెప్పారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న కార్యకర్తలను ఒకే తాటిపై నడిపించేందుకు ఈ ఎన్ను పోటు కార్యక్రమం ద్వారా ప్రణాళిక సిద్ధం చేసుకుంటానని భరోసా ఇచ్చారు.4 వ తేదీన అనగా బుధవారం నాడు టవర్ క్లాక్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు అన్ని గ్రామాల నుంచి తరలి వచ్చే కార్యకర్తలతో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరుగుతుందని మేరీగ మురళీధర్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడవలూరు.భక్తవత్సల రెడ్డి సన్నారెడ్డి.చెంచు రాఘవ రెడ్డి , మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి.శ్రీనివాసులు రెడ్డి ,పాదర్తి రాధాకృష్ణారెడ్డి,ఎంపీపీ దానరి.అంజమ్మ, జడ్పిటిసి దానరి.కోటయ్య ,నరమాల. రమణయ్య,రాజా రెడ్డి.దువ్వూరు రమణారెడ్డి,పాపా రెడ్డి,రాజశేఖర రెడ్డి. మాజీ జెడ్పిటిసి ప్రసాద్ గౌడ్,మధు రెడ్డి. ఏనుగు.సుధాకర్ నాయుడు,కస్తూర్ రెడ్డి. చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి,షనీల్ రెడ్డి, కస్తూరయ్య యాదవ్,దేవారెడ్డి.నాగూర్ రెడ్డి,పరంధామ రెడ్డి,చంద్రారెడ్డి,పాములు. సురేంద్ర,కనుపూరు.జగదీష్,మల్లి శీనయ్య,దువ్వూరు.లోకేష్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి,కోటారెడ్డి,కోట,వాకాడు,చిట్టమూరు మండలాల మండల కమిటీ నాయకులు, ఎంపీటీసీలు,సర్పంచులు,సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): పర్యావరణం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ కు సంబంధించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ కప్పులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ ఫోర్క్ లు, ప్లాస్టిక్ స్పూన్లు తదితర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం జరిగిందన్నారు.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం కొత్త థీమ్‌తో జరుపుకుంటారని, ఈసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2025 థీమ్ "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అన్నారు. ఇందుకనుగుణంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు







కర్నూలు, జూన్ 02(శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. 1. నగరంలోని ముఖ్య కూడళ్లలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష, సి.హెచ్. శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు. 2. శ్రీనివాస నగర్ నందు కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు దాసన్న ఫిర్యాదు చేశారు. 3. ఎఫ్‌సిఐ కాలనీ–1 నందు విధి దీపాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికుడు ఆర్.శ్రీనివాసరావు విన్నవించారు. 4. జొహరాపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ మీరు సక్రమంగా ప్రవహించడం లేదని స్థానికుడు సి.వెంకటరమణ ఫిర్యాదు చేశారు. 5. ఏ. క్యాంపు భారత్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుభాషిణి, సరోజమ్మ, సుశీలమ్మ విన్నవించారు. 6. కృష్ణ నగర్ ఐటిసి వద్ద ఓపేన్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సంకల్ప సాయి స్వామి నగర్ వాసులు జి.రామకోటయ్య, పి.శివప్రసాద్ కోరారు. 7. ఈ నెల 7న బక్రీద్ సందర్భంగా ఈద్గాల్లో శుభ్రత పనులు చేపట్టాలని మన్సూర్ బాష, అబ్బాస్, తదితరులు విన్నవించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా ఎగరవేస్తాం -జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న

మంత్రాలయం, జూన్ 2,(శ్రీచక్ర) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేస్తాం అని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న అన్నారు. సోమవారం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్నను ఆయన స్వగృహంలో కౌతాళం మండలం రౌడూరు గ్రామం జనసేన పార్టీ నాయకులు హుసేని , మహమ్మద్ ఇద్దరూ కలిసి జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మన్న ను కలిసి శాలువతో సన్మానించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. జనసేన పార్టీ తరపున కార్యకర్తలకు



జనసేన పార్టీ కోట ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరుపున క్యాండిడేట్లను ఎన్నిక చేయడం గురించి చర్చించారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీఏ కూటమి కోటాలో భాగంగా మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తామని జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న ధీమా వ్యక్తం చేశారు.

## మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

### జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియా పై అవగాహన కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియా తో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్




ప్రక్రియలను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీదారుని తో మాట్లాడి అర్జీ కి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.. గూడూరు తహసిల్దార్ లాగిన్ లో 5, 6 రోజుల నుండి ఒక అర్జీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లాగిన్ లో 6 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా ఉన్నాయన్నారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13 , కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వద్ద ఒక అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.×మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటించండిమండల స్పెషల్ అధికారులు 2 నెలల్లో మండలం లోని అన్ని గ్రామాలను పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎఫ్ పి షాపులు, వసతి గృహాలు, ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంక్ లు శుభ్రత, పారిశుద్ధ్యనీ, డ్రైనేజ్ క్లీనింగ్, తదితరాలను పరిశీలించి నిర్దేశించిన ప్రొఫార్మాల్లో తనిఖీ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు... వర్షాకాలం మొదలవుతున్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మాస్టర్ ట్రైనర్ లు మండలాలలో ట్రైనింగ్ ఇచ్చిన వారిని వారి లాగిన్ లో మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## ఉగ్రవాదం నశించాలి.. దేశ సమైక్యతను కాపాడుకోవాలి - సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ

మంత్రాలయం, జూన్ 2,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల కేంద్రంలో ఉగ్రవాదం నశించాలి దేశ సమైక్యతను కాపాడుకోవాలని సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం సమైక్య శాంతియుత ర్యాలీ ఎమ్మార్వో ఆఫీసు నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం అంబేద్కర్ సర్కిల్ లో గంటపాటు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సిపిఐ మంత్రాలయం తాలూకా నాయకులు భాస్కర్ యాదవ్, పెద్దకడబూరు, మంత్రాలయం సిపిఎం నాయకులు తిక్కన్న . హెచ్ జయరాజు లు మాట్లాడుతూ, ముఖ్యంగా పహల్గం ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించాలి దేశ సమైక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలది దేశ ప్రధాని నరేంద్ర మోడీ



ది అని వారు అన్నారు. దేశంలో మతోన్మాదులు ఎక్కువై ఎక్కడ చూసినా దాడులు దౌర్జన్యాలు చేస్తున్న కూడా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమైన విషయం దేశ సమగ్రత కోసం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష ఎర్రజెండా పార్టీలు పోరాడుతూ ఉంటుందన్నారు. అలాగే దేశం కోసం పోరాడుతున్న సైనికులకు దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీలు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మన్న నాయక్, గాబ్రియేలు, ఏఐవైఎఫ్ రాజు, సిపిఎం నాయకులు శ్రీనివాసులు, బి అనిల్, ప్రాణేష్, ఆంద్రయ, వీరేష్, డివైఎఫ్ఐ నాయకులు సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### పొదుపు సంఘాల మహిళలకు ముగ్గుల పోటీలు






కర్నూలు, జూన్ 02(శ్రీచక్ర): యోగాంధ్ర మాసోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం స్థానిక దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ పాఠశాల మైదానంలో, మెప్మా విభాగం అధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు యోగాంధ్ర చైతన్య ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేతగా జె.స్వప్న, ద్వితీయ విజేతగా ఎస్.రాజేశ్వరి, తృతీయ విజేతగా జి.భవన గెలుపొందగా, వారికి కమిషనర్ బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న వారందరికీ సైతం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ప్రజలు తమ జీవితంలో యోగాను ఓ భాగంగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగా మాసోత్సవ కార్యక్రమా ల్లో జనం పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టౌన్ మెప్మా ప్రాజెక్ట్ మిషన్ అధికారి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో రభస...



వెల్దుర్తి జూన్ 02 (శ్రీ చక్ర) : స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ఎల్ బండ గ్రామానికి చెందిన షేక్షావలి పనులు కాలేదంటూ.. తాసిల్దార్ పై వాడి వేడిగా మాటలు యుద్ధం కొనసాగింది. వీఆర్వో కృష్ణమూర్తి పనులు సక్రమంగా చేయడం లేదని తాసిల్దార్ సాక్షిగా రభస జరిగింది. దీంతో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ పై, వీఆర్వో కృష్ణమూర్తి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## 35 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు :ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దిన్



కర్నూలు, జూన్ 02(శ్రీచక్ర): కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఉత్తర్వులు మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ శ్రీ మన్సూరుద్దిన్ ఆధ్వర్యంలో కర్నూల్ ట్రాఫిక్ సిబ్బంది ప్రతి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడమైది. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడినవారిపై కేసులు నమోదు చేసిన వారిని 2వ తేదీ కోర్టులో హాజరు పరిచారు. కర్నూలు జెఎఫ్సీఎం కోర్టు వారు 35 మందికి ఒక్కొక్కరికి రూ. 10వేలరూపాయలురూ.లక్షల50వేలురూపాయలుజరిమానా విధించడమైన దని కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీను తెలపడం అయినది.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం


### భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

జనగామ,జూన్2 : ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థ మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం. "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 17 అర్జీలు.-జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి,





భీమవరం జూన్ 2( శ్రీచక్ర )ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 17 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడేరు గ్రామ అభివృద్ధికి కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ కేంద్రమంత్రి వర్మను కలిసి తాడేరు గ్రామ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు





భీమవరం: జూన్ 2( శ్రీచక్ర )తాడేరు గ్రామంలోని రక్షిత మంచినీరు అందించేందుకు మైక్రో ఫిల్టరేషన్, స్మశాన వాటిక అభివృద్ధికి కేంద్రం నుండి నిధుల మంజూరుకు కేంద్రమంత్రి ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. సోమవారం భీమవరంలోని బీజేపీ నరసాపురం పార్లమెంటరీ కార్యాలయంలో తాడేరు గ్రామస్తులు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. తాడేరు గ్రామం భీమవరం మున్సిపాలిటి విలీన గ్రామాలలో భాగమై ఉండటంతో జల్ జీవన్ మిషన్ లాంటి పథకాలకు అర్హత కోల్పోయిన విషయాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో రక్షిత మంచినీటి సమస్య, స్మశాన వాటిక అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ లోపాలను వివరిస్తూ జనసేన నాయకులు బండి రమేష్, బీజేపీ నాయకురాలు హేమలక్ష్మి తదితరులు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు వినతి పత్రం అందించారు.వెంటనే స్పందించిన మంత్రి వర్మ, నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, మైక్రో ఫిల్టరేషన్ ఏర్పాటుకు అంచనాలు రూపొందించి పంపాలని ఆదేశించారు. అంతేకాకుండా, స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ నిధులు లేదా సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగర వెంకటేశ్వరరావు, పెంటపాటి మురళి, గంధం పెద్దబాబు, కోమటి భాస్కరరావు, పెంటపాటి నాని, ఎన్. సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం: జూన్ 2, (శ్రీ చక్ర)పశ్చిమ గోదావరి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ తో సమావేశమై బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జూన్ 12వ తేదీని ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 1 నుండి జూన్ 30 వరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ బృందాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల కార్మికులను రక్షించడం, పాఠశాల విద్య మరియు సమర్థవంతమైన పునరావాసం కోసం లైన్ విభాగాల ప్రతినిధులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, విద్యా శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవా అథారిటీ, బాలల రక్షణ అధికారి మరియు చైల్డ్ లైన్, స్వచ్ఛంద సంస్థలు, బి బి ఏ వంటి సంబంధిత లైన్ విభాగాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కమిటీ సభ్యులందరి సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో పాటు కార్మిక శాఖ అధికారులు రైల్వే స్టేషన్లు, హోటళ్ళు, ధాబాలు, బార్లు, రెస్టారెంట్లు, ఇటుక బట్టీలు, దుకాణాలు ఉ సంస్థలు, భవనాలు మరియు ఇతర నిర్మాణ పనుల ప్రదేశాలు, ఆటో మొబైల్ వర్క్‌షాప్‌లు, గృహ పని ప్రదేశాలలో 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను నియమించడాన్ని, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కౌమారదశ కార్మికులను గుర్తించాలన్నారు. బాల మరియు కౌమార కార్మిక చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం వృత్తులు మరియు ప్రక్రియలలో పిల్లలను నియమించడాన్ని నిషేధించడం జరిగిందన్నారు. తనిఖీ చేసిన ప్రదేశాలలో బాలల పట్టుపడితే బాల మరియు కౌమార కార్మిక చట్టం, 1986 లోని సెక్షన్ 3 ఉ సెక్షన్ 3ం నిబంధనలను ఉల్లంఘించే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల మరియు కౌమార కార్మికులను ప్రోత్సహించకపోవడం ప్రతి శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండాలని, బడి బయట ఉంటే వారిని బాల కార్మికుల కింద గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పిల్లలు 6, 7, 8 తరగతులలో బడి మధ్యలో మానేస్తున్నారన్నారని, అట్టివారిని గుర్తించి తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లాలో ఎటువంటి డ్రాపౌట్స్ లేకుండా చూసుకోవాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డ పాఠశాలలో ఉండేలా చూడాలని విద్యా శాఖను ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పోలీసు శాఖ తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో బాల కార్మిక నిర్మూలనకు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఏదైనా గమనించినట్లయితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ముమ్మరం చేయాలని, జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండేలా చూడాలని సంబంధిత లైన్ విభాగాలను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చడానికి జూన్ 30 వరకు బాల కార్మికుల గుర్తింపు, విడుదల, రక్షణ మరియు పునరావాసం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ మూడో తేదీన భీమవరం ఇండస్ట్రియల్ ఏరియా, 4వ తేదీన తణుకు, ఐదో తేదీన తాడేపల్లిగూడెం, ఆరో తేదీన పాలకొల్లు, పదో తేదీన నరసాపురం పట్టణ ప్రాంతాల్లో, 11వ తేదీన కాళ్ల మండలం కాళ్ళ , పెదమిరం, 12వ తేదీన భీమవరం రూరల్ మండలం, 13వ తేదీన పెనుగొండ, 17వ తేదీన ఆకివీడు, 18వ తేదీన కాళ్ళ ప్రాన్ ప్రాసెసింగ్ యూనిట్స్, 19 తేదీన గణపవరం, 20వ తేదీన అత్తిలి, ఇరగవరం, 21వ తేదీన పెంటపాడు, 24వ తేదీన పెనుమంట్ర, మార్టేరు, 25వ తేదీన పాలకోడేరు, 26వ తేదీన మొగల్తూరు, 27వ తేదీన వీరవాసరం మరియు భీమవరం రూరల్ ప్రాంతాలలో బాల కార్మిక వ్యవస్థ చట్టాలు, శిక్షలు, అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, డీఈవో ఇ.నారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి వి ఎస్ బి ఆర్ రాజు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, ఎస్ ఎస్ ఏ ఏపీసి పి.శ్యాంసుందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 165 కు సంబంధించి భూములు ఇచ్చిన రైతులకు 7.4 కోట్ల పరిహారం చెల్లింపు జిల్లాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాం.వందే భారత్ ట్రైన్ నరసాపురం వరకు పొడిగింపుకు కృషికేంద్రం ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



భీమవరం జూన్ 2,( శ్రీ చక్ర)ఆకివీడు – దిగమర్రు మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి 165కు సంబంధించి భూములిచ్చిన ఆకివీడు దుంపగడప, అజ్జమూరు తదితర గ్రామాల రైతులకు రూ.7.4 కోట్లు పరిహారాన్ని చెల్లించడం జరిగిందని,కేంద్రం ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు సోమవారం. భీమవరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి పాత్రికేల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఆకివీడు, ఉండి జాతీయ రహదారి కోసం భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన నిధులు పెండింగ్ లో ఉన్నాయని, రైతులకు ఇవ్వాల్సిన సొమ్ములు ఇతర సమస్యలపై దృష్టి సారించి జిల్లా కలెక్టర్ నాగరాణి, ఆర్డీవోలతో రైతులకు నష్ట పరిహారాన్ని అందజేయడానికి ప్రత్యేకంగా కృషి చేశానన్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం తోపాటు సుమారు 6, 7 సంవత్సర కాలాలకు సంబంధించిన వడ్డీని కూడా చెల్లించడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే సర్వీసులను అందుబాటులోకి తేవడానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. జాతీయ రహదారి 216కి సంబంధించి లక్ష్మణేశ్వరం, సీతారాంపురం, మొగల్తూరు రైతులకు సుమారు రూ.6 కోట్లు చెల్లింపుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఒక వారం రోజులులోనే ఆ సొమ్ములు రైతుల ఖాతాలలో జమ కానున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రమైన భీమవరంతోపాటు ఇతర నియోజకవర్గాల్లో మొత్తం 40 పై ఓవర్ల నిర్మాణానికి కృషి చేస్తున్నానని, ఆకివీడు నుంచి దిగమర్రు జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనునట్లు తెలిపారు. జిల్లాలో మూడు రైల్వే స్టేషన్లను అమృత భారత్ రైల్వే స్టేషన్లుగా అభివృద్ధి చేయడం జరుగుచున్నదన్నారు. త్వరలో ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని తెలిపారు. జిల్లాకు సంబంధించిన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి సంబంధిత అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నానని, వాటిని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ రైళ్లను ముఖ్యమైన స్టేషన్లలో హాల్ట్ కొరకు సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. వందే భారత్ రైలును చెన్నై నుంచి నరసాపురం వరకు త్వరలో పొడిగించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం వందే భారత్ చెన్నై నుంచి విజయవాడ వరకు మాత్రమే నడుస్తుందని, అలాగే అత్తిలి, వీరవాసరం లాంటి రైల్వే స్టేషన్ లో విశాఖ, నాగర్ సోల్, సర్కార్ ఎక్స్ ప్రెస్ లకు హాల్ట్ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ చొరవ వల్ల రైతులకు పరిహారం చెల్లింపు జరగడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. పెండింగులో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. పత్రిక విలేకరుల సమావేశంలో భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాతీయ రహదారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరాయుడు పాల్గొన్నారు.

## జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలి: జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి

-ప్రధానమంత్రి ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్" ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.





పెనుగొండ/ భీమవరం: జూన్ 2(, శ్రీ చక్ర)×జిల్లాలో క్షయ వ్యాధిని అంతం చేయడమే లక్ష్యంగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం పెనుగొండ మండలం సిద్ధాంతం టిబి యూనిట్ నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ప్రధానమంత్రి ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్" ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా 60 సంవత్సరాల పైబడిన వారు, షుగర్ పేషెంట్స్, రోగానిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, ఆల్కహాల్ తీసుకునేవారు, స్మోకర్స్, గతంలో టీబీ వ్యాధి బారిన పడినవారు, టిబీ వ్యాది గ్రాస్తుల ఇళ్లలో వున్నవారు వీరంతా పరీక్షలు చేయించుకోవాలని, మన దేశాన్ని క్షయ వ్యాధి లేని దేశంగా తీర్చిదిదాలని కోరారు. ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరు ఎవరైనా సరే టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్ని అందజేయడానికి దత్తతు తీసుకోవచ్చని, దీనికి తొలుత "నిక్షయమిత్ర" గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు. టీబీ పేషెంట్లకు పౌష్టికాహార నిమిత్తం నెలకు 600 రూపాయల విలువగల పౌష్టికాహార సరుకులు ఇచ్చి నిక్షయమిత్రగా నిలవాలని కోరారు. దీనిలో భాగంగా మన జిల్లా కలెక్టర్ నిక్షయమిత్రాగా రిజిస్టర్ అయి 25 మంది పేషంట్లను దత్తత తీసుకోవడం జరిగింది. గుర్తించిన 25 మందికి ఈరోజు ఫుడ్ బాస్కెట్స్ జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఇండస్ట్రియల్ లిస్టులు, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు కూడా నిక్షయమిత్రగా ఉండాలని టీబీ పేషెంట్ల యొక్క ఆరోగ్యం మెరుగుపడేటట్టుగా సహకరించాలని కోరారు. చివరిగా జిల్లా కలెక్టర్ దత్తత తీసుకున్న 25 మంది క్షయరోగుల పౌష్టికాహార ఖర్చుకు సంబంధించిన చెక్కును డిప్యూటీ డిఎంహెచ్ఓకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎండహెచ్వో జి.గీత బాయి, అడిసినల్ డిఎండహెచ్వో డాక్టర్ బి.భాను నాయక్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, పంచాయతీ ప్రెసిడెంట్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సత్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుమిల్లిలో ఉపాధి కూలీ మృతి




కాజులూరు, జూన్ 2 (శ్రీచక్ర)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో భాగంగా పనిచేస్తూ వినకోటి వెంకట్రావు అనే కూలి మృతి చెందాడు.ఈమేరకు ఉపాధి ఎపిఓ బి.వెంకటలక్ష్మి తెలిపారు.కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ రెవెన్యూ పరిధిలో గల ఒక మైనర్ కెనాల్ పనులు జరుగుతున్నాయి ఈనేపథ్యంలో సోమవారం సూమారు 67 మంది కూలీలు పనిచేస్తుండగా మృతుడు వెంకట్రావు పని చేస్తు సడన్ గా కుప్ప కూలి పని దగ్గర పడిపోయాడు దీంతో వెంటనే తోటి కూలీలు స్పందించి స్థానిక వైద్యునికి చూపించగా మృతిచెందినట్ల తెలిపారు.విషయం తెలిసిన మండల ఎపిఓ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.దీంతో వెంకట్రావు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎపిఓ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ పథకంలోపని చేస్తూ అని వార్య కారణాలతో కూలి మరణించినట్లయితే ఇప్పటివరకు 50,రూపాయలు ఇన్సూరెన్స్ గా ఆర్థిక సహాయం అందేది .కానీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆ సహాయాన్ని రెండు లక్షల పెంచడంతో మొదటిసారిగా కాజులూరు మండలంలో మృతుడు వెంకట్రావు కుటుంబ సభ్యులకు అందనున్నది.

## మంత్రి సుభాష్ చే సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



రామచంద్రపురం, జూన్ 2 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 9 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 7.76 లక్షల చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఆంద్రంగి, కావవరం, వెంకటాయపాలెం, కుందూరు, కుయ్యేరు, రామచంద్రపురం, కోలంక, అన్నయ్య పేట తదితర గ్రామాలకు చెందిన బాధితులకు ఈ చెక్కులు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నిధులు వెచ్చించారని మంత్రి సుభాష్ తెలిపారు. బాధితులంతా మెరుగైన వైద్య సహాయం పొంది త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టకాలంలో ఉన్న తమను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన, సీఎంకు నారా చంద్రబాబు నాయుడుకు, నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి సుభాష్ కు బాధితులు ఈసంధర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

### దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం

విజయవాడ,జూన్2(ఆర్ఎన్ఎ):ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్ధేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు-, కార్పొరేట్కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజలు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

## ఒకేసారి 3 లక్షల మందికి లబ్ది

విజయవాడ, జూన్ 2 ఆంధ్రప్రదేశ్లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి.

## యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలి...! మంత్రి వాసంశెట్టి సుభాష్








రామచంద్రాపురం,జూన్ 2 (శ్రీచక్ర) ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారమే యోగాంధ్ర-2025 కార్యక్రమ అంతి లక్ష్యమని,ఈ లక్ష్య సాధనకై యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం అయ్యేలా ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో గల కృత్తివెంటి పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాలలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య, ఆనంద,స్వర్ణాంధ్ర సాకారానికై ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, యువత, ప్రజలంతా సమిష్టిగా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మెడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చడమే కాకుండా యోగాంధ్రప్రదేశ్ గా ప్రపంచంలో రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ ఉండాలని, అందకు తగ్గట్టుగా తగు ముందస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహించి తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పరిరక్షించే విధంగా చైతన్య పర్చేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో పండుగ వాతావరణంలో యోగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సుమారు 2 కోట్ల మంది ప్రజలకు యోగా శిక్షణను ఇచ్చేందుకు 1.25 లక్షల మంది శిక్షకులుగా తీర్చిదిద్దే కార్యక్రమం సాగుతుందన్నారు. యోగా కోసం 2 కోట్ల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యే విధంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంబించగా ఆ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడిని జయించడం, శాంతి, సామరస్యం లాంటి విలువలతో సంపూర్ణ మానవులుగా ఎదగడానికి యోగ సాధన ఒక దిక్సూచిలా సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి భూములు కౌలుకు వేలంపాట ఖరారు





రామచంద్రపురం, జూన్,2 ( శ్రీచక్ర)ద్రాక్షారామం గ్రామంలోని వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం తాలూకు భూములను మూడు సంవత్సరాల పాటుకౌలుకు వేలంపాట ఖరారైయ్యింది. ఈ మేరకు సోమవారం సహాయ కమిషనర్,ఆలయ కార్యనిర్వాహణాదికారిణి అల్లు దుర్గ భవాని, ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.వేగాయమ్మ పేట,వేలంపాలెం, చోడవరం లో గల 17.46 సెంట్లు భూమి 2025 -26 నుండి 2027-28 వరకు 3 సంవత్సరాల పాటు కౌలుకు బహిరంగ వేలం నిర్వహించా 5,94,750 రూపాయలకు ఖరారైంది. గతంలో ఇవే భూములకు ఐదు లక్షల 74 వేలకు పాడుకున్నారు. వేగాయంపేట భూములకు సంబంధించి ఎం.పద్మేశ్ బాబు,కే.వర లక్ష్మి, ఆర్ కృష్ణ లు హెచ్చుపాటతో సొంతం చేసుకున్నారు,అలాగే వెలంపాలెం భూములకు ఆర్ శ్రీనివాసు, ఎం శ్రీనివాసులు హెచ్చు పాట ద్వారా భూములను కౌలుకు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా చోడవరం భూములను యు సతీష్ హెచ్చిపాటద్వారా ఖరారు చేసుకున్నారు.కోటిపల్లి రోడ్ లో గల కళ్యాణ వేదిక డెకరేషన్లకు గతంలో 6,07,200/-లు ఉండగా ప్రస్తుతం ఈరోజు పాటలో ఒక సంవత్సరానికి 6,20,000రూపాయలకు పాడుకున్నారు. వాసంశెట్టి బీమ శంకర సూర్యనారాయణకు ఖరారైంది.దేవాలయంలో వివాహములు సందర్భంగా కళ్యాణమండపములు వేసుకునే హక్కునకు గతంలో సంవత్సరానికి 13,00,000 రూపాయిలు శిస్తు ఉండగా ఈ సంవత్సరం పాటలో 18,05,000 హెచ్చు పాటకు కోటిపల్లి సుబ్బారావు పాడుకున్నారు. ఈ బహిరంగ వేలంలో ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిణి , అల్లు వెంకట దుర్గా భవాని , రామచంద్రపురం దేవాలయ శాఖ తనిఖీదారులు ఆర్.బాలాజీ రాంప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

కర్నూలు, జూన్ 2, తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్మెంట్ ఉంటే డ్యామ్కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారునిండు కుండలా ప్రాజెక్టులుభారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జురాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

## కేబినెట్ లో ఎర్త్...బెర్త్...

### పది రోజుల్లో విస్తరణ...

విజయవాడ, జూన్ 2, కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది.

# స్పోర్ట్స్ న్యూస్

## శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యాకు జరిమానా

అహ్మదాబాద్: ఐపీఎల్ 2025 ఫైనల్లోకి పంజాబ్ కింగ్స్ జట్టు ప్రవేశించింది. ఆదివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో అయిదు వికెట్ల తేడాతో పంబాజ్ విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఆ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్ శ్రేయాస్‌కు 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు ఫైన్ వేశారు. ఆ జట్టులోకి సభ్యులకు 6 లక్షలు లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోతను విధించనున్నారు.ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఫైన్ వేశారు. అతనికి 30 లక్షల జరిమానా విధించారు. ముంబై ఇండియన్స్ జట్టులోని ఇతర సభ్యులకు 12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ వసూల్ చేయనున్నారు. పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ విరోచిత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అతను 41 బంతుల్లో 87 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. 2014లో పంజాబ్ ఫైనల్స్‌లో ఆడింది. మంగళవారం ఆర్సీబీతో టైటిల్ పోరులో పాల్గొనున్నది.204 టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకున్నది. జోష్ ఇంగ్లిస్ 21 బంతుల్లో 38, వదేరా 29 బంతుల్లో 48 రన్స్ చేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. అయ్యర్, వదేరాలు కేవలం 7.5 ఓవర్లలో 84 రన్స్ జోడించి ముంబైని స్టన్ చేశారు. అయ్యర్ తన ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు బాదాడు.



## త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు.. పదవి నుంచి తప్పుకోనున్న బిన్నీ..! తాత్కాలిక చైర్మన్‌గా రాజీవ్ శుక్లాకు ఛాన్స్..!

భారత క్రికెట్ నియంత్రణ బోర్డు అధ్యక్షుడి రోజర్ బిన్నీ తప్పుకోనున్నట్లు తెలుస్తున్నది. ఆయన స్థానంలో జులై తాత్కాలిక అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నది. ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ వయసు జులై 19 నాటికి ఆయనకు 70 సంవత్సరాలు నిండనున్నాయి. అయితే, బీసీసీఐ నిబంధనల ప్రకారం.. అధ్యక్ష పదవికి గరిష్ట వయోపరిమితి 70 సంవత్సరాలు కాగా.. నిబంధనల మేరకు ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి రానున్నది. దాంతో ఖాళీని భర్తీ చేసేందుకు 65 ఏళ్ల శుక్లా మూడు నెలల పాటు తాత్కాలిక బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి.సెప్టెంబర్‌లో జరిగే వార్షిక సర్వసభ్య సమావేశం (ఒఉఓ) సందర్భంగా రాజీవ్ శుక్లాకు 66 ఏళ్లు నిండుతాయని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దాంతో ఆయన అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ పడే అవకాశాలున్నాయి. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. బీసీసీఐ అధ్యక్షుడి వయస్సు 70 ఏళ్లు మించకూడదు. అలాగే 2021లో బీసీసీఐ 90వ ఏజీఎం తర్వాత ఒక ప్రకటనలో 'మ్యాచ్ అధికారులు, అసోసియేట్ సభ్యుల వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. అయితే అది వారి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని పేర్కొంది.రోజర్ బిన్నీ అక్టోబర్ 2022లో బీసీసీఐ 36వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. గంగూలీ తన మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోగా.. బిన్నీ ఒక్కడే పదవికి పోటీపడ్డారు. బిన్నీ బీసీసీఐ అధ్యక్షుడైన తర్వాత.. భారత్ రెండు పరిమిత ఓవర్ల ఫార్మాట్ ఐసీసీ టోర్నమెంట్‌లను గెలుచుకుంది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్, 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. చారిత్రాత్మక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (చిఖఏ) కూడా బిన్నీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో మొదలైంది. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యం లభించింది. ఆటగాళ్ల జీతకాలు సైతం పెరిగాయి. టీమిండియా సీనియర్లు సైతం డొమెస్టిక్ క్రికెట్ ఆడేలా కఠిన చర్యలు తీసుకుంది బీసీసీఐ.ఇక రోజర్ బిన్నీ విషయానికి వస్తే.. 1983 ప్రపంచ కప్ విజేత జట్టులో కీలక సభ్యుడు. ఆల్ రౌండర్ బిన్నీ 27 టెస్ట్ మ్యాచ్‌లు, 72 వన్డేల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ మ్యాచుల్లో 47 వికెట్లు పడగొట్టాడు. ఐదు హాఫ్ సెంచరీల సహాయంతో 830 పరుగులు చేశాడు. 72 వన్డేల్లో 77 వికెట్లు పడగొట్టాడు. హాఫ్ సెంచరీ సహాయంతో 629 పరుగులు చేశాడు. భారత్ తొలి వన్డే ప్రపంచ కప్ (1983) గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 1983 ప్రపంచ కప్‌లో టీమిండియా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. వరల్డ్ కప్‌లో 18 వికెట్లు పడగొట్టాడు. బిన్నీ గతంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా పని చేశారు.



## కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై కేసు నమోదు

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరు లోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్‌లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు.కాగా, కోహ్లీకి చెందిన ఈ బబ్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.




## తిరుగులేని 'స్కై'.. ఆ రికార్డు సాధించిన తొలి బ్యాటర్‌గా..

ఐపిఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ప్రయాణం ముగిసింది. ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో ముంబై పరాజయం పాలైంది. ముంబై ఓడినప్పటికీ.. ఆ జట్టు స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ కొత్త చరిత్ర సృష్టించాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో 700లకు పైగా పరుగులు సాధించిన తొలి ముంబై ఇండియన్స్ బ్యాటర్‌గా, ఐపీఎల్‌లో ఈ ఘనత సాధించిన తొలి నాన్ ఓపెనర్‌గా అతను రికార్డుల్లోకెక్కాడు.ఈ సీజన్‌లో సూర్య కుమార్ యాదవ్ 16 మ్యాచుల్లో 167.92 స్ట్రైక్‌రేటుతో, 65.18 యావరేజ్‌తో, ఐదు హాఫ్ సెంచరీలతో 717 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో నిలిచాడు. సూర్య తర్వాత ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నారు. 2010లో సచిన్ 618 పరుగులు చేశారు. దీంతో పాటు మరో ఘనతను (ఔవలి ఖీవఇఃనీతీట) కూడా స్కై సాధించాడు. ఆడిన 16 ఇన్నింగ్స్‌ల్లోనూ 25+ పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా అతను నిలిచాడు. స్కై తర్వాతి స్థానంలో రాబిన్ ఉతప్ప ఈ రికార్డు సాధించాడు. ఉతప్ప వరుసగా 10 ఇన్నింగ్స్‌లో 25+ పరుగులు చేశాడు.




## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన హెన్రిచ్ క్లాసెన్




దర్బన్: సౌతాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దక్షిణాఫ్రికా జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా అతను ఆడాడు. అయితే ఇటీవల ఏప్రిల్‌లో దక్షిణాఫ్రికా క్రికెట్.. అతన్ని సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తప్పించింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి దూరం కావాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. 2024 జనవరిలో అతను టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. దక్షిణాఫ్రికా తరఫున నాలుగు టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20 మ్యాచ్‌లు అతను ఆడాడు.అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించానని, ఇది తనకు విషాదకర దినమని క్లాసెన తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. ఈ నిర్ణయం తీసుకునేందుకు తనకు చాలా సమయం పట్టిందన్నాడు. తన కుటుంబం గురించి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నాడు. టీ20 క్రికెట్‌లో క్లాసెన్ విధ్వంసకర బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే టీ20 కెరీర్‌ను పొడిగించాలని అతను నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడాడు. ఇక మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో సియాటెల్ ఆర్కాస్ తరఫునఆడేందుకు అతను కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. ద హండ్రెడ్ టోర్నీలో అతను మాంచెస్టర్ ఒరిజినల్స్ తరఫున ఆడనున్నాడు.

## కార్ల్‌సన్‌పై గుకేశ్ స్టన్నింగ్ విక్టరీ.. వరల్డ్ నెంబర్ 1 అసహనం.




స్టావెంజర్: ప్రపంచ చాంపియన్ డీ గుకేశ్(ఆ ఉబీఎవబష్ట్ర).. నార్వే చెస్ టోర్నీలో స్టన్నింగ్ విక్టరీ కొట్టాడు. స్టావెంజర్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో .. వరల్డ్ నెంబర్ 1 మ్యాగ్నస్ కార్ల్‌సన్‌పై క్లాసికల్ గేమ్‌లో విజయం సాధించాడు. నార్వే చెస్ టోర్నీ ఆరవ రౌండ్‌లో గుకేశ్ ఆ విక్టరీ నమోదు చేశాడు. అయితే గేమ్ ముగిసిన తర్వాత కార్ల్‌సన్.. అసహనంతో బల్లను గట్టిగా గుద్దాడు. దీంతో చెస్ వుడెన్ పీస్‌లు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ తర్వాత గుకేశ్ ఇష్టం లేనట్లుగా షేక్ హ్యాండ్ ఇచ్చాడు. తేరుకున్న కార్ల్‌సన్ మళ్లీ టేబుల్‌పై పావులను అమర్చే ప్రయత్నం చేశాడు.కార్ల్‌సన్ ఓటమిని ఎదుర్కోవడం చాలా అరుదైన అంశం. 100కు 99 సార్లు ఆ మ్యాచ్‌లో ఓడిపోయే అవకాశం ఉందని, కానీ లక్కీగా ఆ మ్యాచ్‌ను గెలిచినట్లు గుకేశ్ తెలిపాడు. గత ఏడాది డిసెంబర్‌లో వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ నిర్ణయాత్మక గేమ్‌లో చైనీస్ ప్లేయర్ డింగ్ లీరెన్‌పై గుకేశ్ ఇదే తరహాలో విక్టరీ కొట్టాడు.నార్వే గ్రాండ్‌మాస్టర్‌పై క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ గెలవడం ఇదే మొదటిసారి. కార్ల్‌సన్‌పై విజయం సాధించిన రెండో భారతీయ ప్లేయర్‌గా 19 ఏళ్ల గుకేశ్ నిలిచాడు. గతంలో రమేశ్‌బాబు ప్రజ్ఞానంద చేతిలో ఆయన ఓటమి చవిచూశాడు.

## వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2015, 2019 సంవత్సరాల్లో వరల్డ్‌కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో అతను సభ్యుడిగా ఉన్నాడు. తక్షణమే వన్డేల నుంచి వైదొలుగుతున్నట్లు అతను ఇవాళ ప్రకటించాడు. వన్డే క్రికెట్‌ను ఇక ఆడలేనన్నాడు. ఆస్ట్రేలియా తరఫున అతను మొత్తం 149 వన్డేలు ఆడాడు. వన్డేలకు గుడ్‌బై చెప్పినా.. టీ20లకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలన్న ఆసక్తిని కూడా అతను వెల్లడించాడు.మ్యాక్స్‌వెల్ వయసు 36 ఏళ్లు. అయితే అతను ఇంకా టెస్టు క్రికెట్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించలేదు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌లో ఆసీస్ ఓడిన తర్వాత ఆ జట్టు ప్లేయర్ స్టీవన్ స్మిత్ వన్డేలకు వీడ్కోలు పలికారు. ఆ బాటలోనే మ్యాక్స్‌వెల్ అడుగులు వేశారు. ఫైనల్ వర్డ్ పోడ్‌కాస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను వన్డే రిటైర్మెంట్‌కు చెందిన ప్రకటన చేశారు. 2022లో తన కాలు విరిగిన తర్వాత సమస్య ఎక్కువైందని, ఇక తాజా చాంపియన్స్ ట్రోఫీలో ఆ సమస్య మళ్లీ పెరిగినట్లు చెప్పారు.వన్డేల్లో మ్యాక్స్‌వెల్ రికార్డు అద్భుతంగా ఉంది. 149 వన్డేల్లో అతను 3990 రన్స్ చేశాడు. బ్యాటింగ్ యావరేజ్ 33.81గా ఉన్నది. ఇక 47.32 సగటుతో అతను 77 వికెట్లు తీసుకున్నాడు.




# రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదు.. కారణాలు ఇవే!



పండ్లు మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అయితే పండ్లను తినాలని భావించే వారు ఎలాంటి పండ్లు మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఏవి మనకు హాని చెయ్యవు అనేది తెలుసుకోవాలి. మన ఆరోగ్యానికి దోహదం చేసే పండ్లలో యాపిల్ అన్నిటికంటే ముఖ్యమైనది. ప్రతి రోజూ ఒక యాపిల్ పండు తింటే అనేక రోగాలకు చెక్ పెట్టవచ్చునని, ఆరోగ్యంగా జీవించవచ్చు అని చాలా మంది వైద్యులు చెబుతున్నారు. యాపిల్ లో యాంటీ ఆక్సిడెంట్స్ .. అనేక అనారోగ్యాలకు చెక్ యాపిల్ ను రోజు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్స్ లో మన సహ్రీరైకి కావాల్సిన సహజ యాంటీ ఆక్సిడెంట్ లు ఉంటాయి. యాపిల్స్ తినటం కారణంగా మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. అందుకే కచ్చితంగా ప్రతీరోజూ యాపిల్ తినాలని చాలా మంది చెబుతుంటారు. అలా నిత్యం యాపిల్ తింటే డాక్టర్ వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదని చెప్తారు. యాపిల్ తో ఊబకాయానికి చెక్ యాపిల్ శరీర బరువును తగ్గించటానికి ఎంతో ఉపయోగపడతాయి. యాపిల్స్ మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. ఊబకాయం, తలనొప్పి, ఆస్తమా, అనీమియా, క్షయ, కీళ్లనొప్పులు, నాడీ సమస్యలు, నిద్రలేమి, జలుబు వంటి అనేక సమస్యలకు యాపిల్స్ తిన్నవారికి ఉపశమనం లభిస్తుంది. యాపిల్స్ మన కంటి చూపును మెరుగు పరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. యాపిల్స్ తో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా యాపిల్ గుండె ఆరోగ్యాన్ని కూడా సంరక్షిస్తుంది. యాపిల్స్ చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. యాపిల్స్ మన చర్మాన్ని యవ్వనంగా ఉండేలా చేస్తాయి. మన శరీరం నుండి టాక్సిన్స్ ను బయటకు పంపుతాయి. నిత్యం యాపిల్ తినడం వల్ల చాలా రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. యాపిల్స్ లో ఉండే గుణాల వలన పెద్దపేగు, రొమ్ము క్యాన్సర్లకు సంబంధించిన కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి.

# క్యాన్సర్‌ను తెలుగులో ఏమని పిలుస్తారో తెలుసా..?



క్యాన్సర్ అనే వ్యాధి గురించి అందరికి తెలిసిందే. ఇదొక ప్రమాదకరమైన వ్యాధి అని అందరూ భావిస్తుంటారు. అయితే క్యాన్సర్ అనే పదం ఆంగ్ల భాషలోనిది. తెలుగులో క్యాన్సర్‌ని ఏమని పిలుస్తారో చాలామందికి తెలియదు. క్యాన్సర్‌ను తెలుగులో ఏమాంటారో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. క్యాన్సర్‌కు తెలుగులో "కర్కట రోగం" అంటారు. ఈ పేరు వినడానికి కొంచెం కఠినంగా ఉన్నా, ఈ వ్యాధి యొక్క భయానకమైన స్వభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. కర్కటకం అంటే పీత. పీత ఒకసారి పట్టుకుంటే వదలదు, అలాగే ఈ రోగం కూడా శరీరంలోని కణాలను పట్టుకుని విపరీతంగా వృద్ధి చెందుతూ ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. విశేష యోగాలతో ఈ రాశులవారికి పండుగే!" క్యాన్సర్ అనేది కేవలం ఒక వ్యాధి కాదు, ఇది అనేక రకాల వ్యాధుల సముదాయం. శరీరంలోని ఏ భాగంలోనైనా కణాలు పెరగడం మొదలైతే అది క్యాన్సర్‌గా మారుతుంది. ఈ కణాలు ఒక గడ్డలాగా ఏర్పడవచ్చు లేదా రక్తంలో కలిసిపోయి శరీరమంతా వ్యాపించవచ్చు.


# బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు!

వేసవికాలంలో మనకు ఆరోగ్యాన్నిచ్చే ఎన్నో పానీయాలు ఉన్నాయి. మండుతున్న ఎండలకు దివ్య ఔషధంగా బార్లీ నీళ్ళు పనిచేస్తాయి. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. మూత్ర విసర్జన సమయంలో మంట, దుర్వాసనకు చెక్ ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతు ,మూత్రం కూడా సరిగ్గా రాక అనేకమంది అల్లాడిపోతున్నారు. అలాంటి వారికి మూత్రం సాఫీగా రావటంతో పాటు, మూత్ర విసర్జన సమయంలో వచ్చే మంటకు బార్లీ నీరు తాగితే ఉపశమనం కలుగుతుంది. మూత్ర విసర్జన సమయంలో దుర్వాసన సమస్యకు బార్లీ గింజల నీరు తాగడం వలన విముక్తి లభిస్తుంది. డయాబెటిస్, హైబీపీతో బాధపడుతున్నారా? బార్లీ నీటిలో అనేకమైన పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఫైబర్ తగిన మోతాదులో ఉంటుంది .ఫైబర్ ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది.కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని జరగడానికి ఆస్కారం లేదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి బార్లీ నీరు తాగడం వలన ప్రయోజనం ఉంటుంది. బార్లీ నీరు అధిక రక్తపోటును కంట్రోల్ చేస్తుంది. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు ఈ సమయంలో బార్లీ నీరు తాగండి నూటికి ఎనభై శాతం మంది అధిక బరువుతో ఇబ్బంది పడే వారిని చూస్తున్నాము. వారు ఫుడ్ ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకున్నా కిలోలు కిలోలు బరువు పెరుగుతున్నారు తప్ప తగ్గడం లేదు. అల్లాంటి వారు ఈ బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు అయితే మీరు వ్యాయామం చేసే సమయంలో లేదా వ్యాయామం చేసిన తరువాత ఈ నీరు తాగితే మీ బాడీలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. బార్లీ నీరు తాగితే ఈ బెనిఫిట్స్ కూడా ఈ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది.ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. ఒక వారం రోజుల పాటు ఉదయం క్రమం తప్పకుండా తాగితే గుండెల్లో మంట,గ్యాస్ వంటి సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోగలుగుతారు. ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు! బార్లీ నీరు మలబద్ధకానికి మంచి మెడిసిన్ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం, వేసవికాలంలో నాన్ వెజ్ ఫుడ్ ఎక్కువ తినడం వలన కూడా మలబద్ధక సమస్య ఏర్పడుతుంది. ఈసమస్య కారణంగా ఇబ్బంది పడేవారికి బార్లీ నీరు మంచి మెడిసిన్ లాగ పనిచేస్తుంది. కాకపోతే ఉదయానే పరగడుపున ఈ నీటిని సేవిస్తే మంచి ఫలితం దక్కుతుంది.

# రాత్రి ఇలా చేస్తే చాలు చెడు కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. గుండె ఆరోగ్యం రెట్టింపు!

వెల్లుల్లి... మన వంటింట్లో కనిపించే ఒక మామూలు దినుసు కాదు. ఘాటైన వాసనతో, రుచికి ప్రత్యేకతను జోడించే ఈ చిన్న రెబ్బల్లో అపారమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. శతాబ్దాలుగా ఆయుర్వేదంలోనూ, సంప్రదాయ వైద్య పద్ధతుల్లోనూ దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చాలా మంది వెల్లుల్లిని పగటిపూట లేదా ఉదయం పరగడుపున తీసుకోవడం గురించి వినే ఉంటారు. అయితే, రాత్రి పడుకునే ముందు ఒక వెల్లుల్లి రెబ్బను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి మీకు తెలుసా? అవును, ఈ చిన్న అలవాటు మీ మొత్తం ఆరోగ్యంపై, ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతి తీసుకునే ప్రక్రియపై ఎంతో సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. రోగ నిరోధక శక్తి బలోపేతం: రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. రాత్రంతా నిద్రలో శరీరం తనను తాను పునరుద్ధరించుకునేటప్పుడు, ఈ అల్లిసిన్ బాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయపడుతుంది. తద్వారా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు: గుండె సమస్యలతో బాధపడేవారికి వెల్లుల్లి ఒక వరం అని చెప్పవచ్చు. రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం







రక్తపోటు (బీపీ) ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఊఆఒ) స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: రాత్రిపూట వెల్లుల్లి తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది కడుపులో ఉండే హానికరమైన బాక్టీరియాను తొలగించి, పేగుల్లో మంచి బాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి రాత్రిపూట వెల్లుల్లి తీసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. రాత్రి భోజనం తర్వాత దీనిని తీసుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి కూడా ఇది పరోక్షంగా సహాయపడుతుంది. 5 5 00:00 / 01:59 ప్రశాంతమైన నిద్రకు సహాయం: చాలా మంది రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తినడం వల్ల నిద్ర మెరుగుపడుతుందని చెబుతారు. వెల్లుల్లిలోని కొన్ని సమ్మేళనాలు మనసుకు ప్రశాంతతను చేకూర్చి, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గితే సహజంగానే నిద్ర త్వరగా పడుతుంది, నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. కొందరికి వెల్లుల్లి ఘాటు వాసన ఇబ్బంది కలిగించవచ్చు అనుకుంటారు, కానీ చాలా మందికి ఇది రిలాక్సేషన్‌కు సహాయపడుతుందని అనుభవపూర్వకంగా నిరూపితమైంది. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!" శరీరాన్ని శుభ్రపరుస్తుంది (డిటాక్సిఫికేషన్): వెల్లుల్లి ఒక సహజమైన డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. రాత్రిపూట శరీరం తనను తాను శుభ్రపరుచుకునే ప్రక్రియలో ఉన్నప్పుడు, వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విష సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కాలేయం పనితీరును మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. ఎలా తీసుకోవాలి? రాత్రిపూట వెల్లుల్లి తినడానికి ఉత్తమ మార్గం – ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను చిన్న ముక్కలుగా కట్ చేసి, నీటితో పాటు నేరుగా మింగడం. నమిలితే ఘాటు ఎక్కువగా ఉండి, వాసన ఇబ్బంది కలిగించవచ్చు. మొదట్లో ఒక రెబ్బతో ప్రారంభించి, మీ శరీరం ఎలా స్పందిస్తుందో చూసి పరిమాణాన్ని పెంచుకోవచ్చు. దీన్ని పడుకోవడానికి కాసేపు ముందు, ఏదైనా తిన్న తర్వాత తీసుకోవడం మంచిది, ఎందుకంటే కొందరికి ఖాళీ కడుపుతో తీసుకుంటే ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. ఈ చిన్న అలవాటును మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే వెల్లుల్లి ఆరోగ్యానికి మంచిదే అయినా, అతిగా తీసుకోకూడదు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా మందులు వాడుతున్నవారు వెల్లుల్లిని తమ దినచర్యలో భాగంగా చేసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

# సబ్జా గింజలతో ఫుల్ ఆరోగ్యం.. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!

మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే వాటిలో సబ్జా గింజలు ఒకటి. ఇక ఈ వేసవిలో సబ్జా గింజలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వేసవి తాపానికి తల్లడిల్లుతున్న ప్రతిఒక్కరికి సబ్జా గింజలతో బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి. అధిక వేడితో ఇబ్బంది పడేవారు రోజుకు మూడు సార్లు నానబెట్టిన సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన వేడి నుండి మీ శరీరం చల్లబడి మంచి ఉపశమనం పొందుతారు. అధిక బరువును తగ్గించడానికి సబ్జా గింజలు అధిక బరువుతో సతమతం అయ్యేవారు అనేక ఆనారోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వారు సబ్జా గింజల నీళ్లను తాగడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. కేలరీలు తక్కువగా కలిగిన సబ్జా గింజలలో ,ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అధిక బరువు సమస్య సబ్జా గింజలను తీసుకుంటే పరిష్కారం అవుతుంది. గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది గుండె సంబంధిత వ్యాధులున్న వారికి ఈ సబ్జా గింజలను నానబెట్టి తాగడం వలన గుండె జబ్బుల నుండి విముక్తి పొందుతారు. ఎందుకంటే సబ్జా గింజలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.బీపీ తగ్గిస్తాయి. రక్త ప్రసరణకు దోహదపడతాయి. ఆర్థరైటిస్ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ సంబంధిత వ్యాధులకు సబ్జా గింజలు చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండేందుకు సబ్జా గింజలు తోడ్పాడుతాయి , చర్మం పై నల్ల మచ్చలు ,మొటిమలు,గజ్జి , తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులున్న వారికి సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన త్వరితగతిన మార్పు వస్తుంది అని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. అరికాళ్ళు పగుళ్ళు ,లేదా అరికాళ్ళలో మంటలు కలిగే వారికి కూడా పగుళ్లను ,మంటలను నియంత్రించడంలో సబ్జా గింజలు పనిచేస్తాయి. సబ్జా గింజలను ఈ పద్ధతులో తగిన మోతాదులో తీసుకోండి శరీరంలో సమస్యలు ఉన్నాయి అని ఎలా బడితే అలా సబ్జా గింజలను ఉపయోగించటం మంచిది కాదు.సబ్జా గింజలను తీసుకోవాలనుకుంటే మినిమం ఒక ఎనిమిది గంటలకు ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టి బాగా నాని ఉబ్బిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో గాని లేదా చల్లారిన పాలల్లో గాని లేదా నిమ్మకాయ రసంతో కానీ కలిపి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.






# అనుష్కని మళ్లీ అలా చూడాలని.. ఫ్యాన్స్ కోరిక ఫలిస్తుందా..?



సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క రేంజ్ ఏంటన్నది అందరికీ తెలిసిందే. సూపర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన అనుష్క అప్పటి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ రేసులో నిలిచింది. మిగతా హీరోయిన్స్ లా కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే అన్నట్టు కాకుండా డిఫరెంట్ కథలు ఎంపిక చేసుకుంటూ హీరోయిన్ గా తనకంటూ ఒక స్పెషల్ క్రేజ్ ఏర్పరచుకుంది అమ్మడు. అనుష్క నటించిన అరుంధతి సినిమా సూపర్ డూపర్ హిట్ అయ్యింది. అప్పటి నుంచి అనుష్క కేవలం కమర్షియల్ సినిమాలనే కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలను చేస్తూ వచ్చింది.అరుంధతి ఇచ్చిన ప్రోత్సాహంతో అనుష్క అదే వరుసలో రుద్రమదేవి, భాగమతి, నిశ్శబ్దం ఇలా ప్రత్యేకమైన సినిమాలు చేసింది. వాటిలో మాక్సిమం మంచి సక్సెస్ అందుకున్నాయి. ఇక బాహుబలి ప్రభాస్ కి సరి జోడీగా దేవసేన పాత్రలో అనుష్క తప్ప మరెవరిని ఊహించుకోవడం కష్టం. అలా రాజకుమారి పాత్రలో నటించి మెప్పించింది అనుష్క. ఐతే అనుష్క ఈమధ్య పూర్తిగా సినిమాలకు దూరం అవుతూ వచ్చింది. నిశ్శబ్దం తర్వాత అమ్మడు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా చేసింది. ఆ తర్వాత అయినా స్పీడ్ పెంచుతుంది అనుకుంటే మళ్లీ కాస్త గ్యాప్ ఇచ్చింది. ప్రస్తుతం క్రిష్ డైరెక్షన్ లో ఘాటి సినిమాతో వస్తుంది అనుష్క. ఐతే అనుష్కని మళ్లీ కమర్షియల్ సినిమాల్లో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. స్టార్ సినిమాల్లో అనుష్క గ్లామర్ రోల్స్ చేస్తే చూసి ఆనందించాలని అనుకుంటున్నారు. ఐతే అది కుదిరే పనిలా కనిపించట్లేదు. అనుష్క సినిమాలనే చేయాలా వద్దా అన్నట్టుగా చేస్తుంది. అలాంటిది ఆమె కమర్షియల్ సినిమాల్లో ఆశించడం తప్పే అవుతుంది. అనుష్క కూడా పూర్తిగా సినిమాలను వదిలేయలేక అలా అని మళ్లీ ఇదివరకులా వరుస ప్రాజెక్ట్ లు ఓకే చేయలేక కన్ ఫ్యూజన్ లో ఉంది. కెరీర్ కి ఎండ్ కార్డ్ వేయాలని చూసినా సినిమాల మీద ఆమె పెంచుకున్న ప్రేమ మళ్లీ మళ్లీ సినిమాలను చేసేలా చేస్తుందని తెలుస్తుంది. ఘాటితో తిరిగి ఫాంలోకి రావాలని చూస్తున్న అనుష్క గ్లామర్ రోల్స్ చేసినా చేయకపోయినా వరుస సినిమాలు చేస్తే చాలని అనుకుంటున్నారు ఆమె ఫ్యాన్స్. కనీసం ఫ్యాన్స్ కోసమైనా అనుష్క తిరిగి స్టార్ సినిమాలు చేస్తుందా అన్న టాక్ వినిపిస్తుంది. ఐతే అదంతా ఆమె ఓన్ డెసిషన్ మీద ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు.

# కమల్.. అలా అనడమెందుకు? డిలీట్ చేయడమెందుకు?


ప్రముఖ నటుడు కమల్ హాసన్.. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో థగ్ లైఫ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. మణిరత్నం దర్శకత్వం వహించిన ఆ సినిమా.. జూన్ 5వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. దీంతో ఆయన ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. అదే సమయంలో వార్తల్లో నిలుస్తున్నారు. రీసెంట్ గా ఓ ప్రమోషనల్ ఈవెంట్ లో కన్నడ మూలం గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. తమిళం నుంచి కన్నడ పుట్టిందని వ్యాఖ్యానించారు. దీంతో కన్నడ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. క్షమాపణలు చెప్పాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. కానీ అందుకు కమల్ ఒప్పుకోవడం లేదు. తప్పు చేయకుంటే చెప్పనంటున్నారు. అదే సమయంలో ప్రమోషన్స్ లో భాగంగా తెలుగు మీడియాకు వరుస ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆ సమయంలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సినిమాతో పాటు మిగతా విషయాలపై కూడా మాట్లాడారు. కానీ ఇప్పుడు థగ్ లైఫ్ మేకర్స్ చేసిన పని వైరల్ గా మారింది. సినిమాకు సంబంధించని ప్రశ్నలను సెన్సార్ చేశారు. అయితే ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మొత్తం థగ్ లైఫ్ కోసమే మాట్లాడారు. కానీ సనాతన ధర్మం గురించి రెండు క్వశ్చన్స్ అడగ్గా, ఆన్సర్ ఇచ్చారు. అవి కూడా తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో సనాతన ధర్మం అంశం కొద్ది రోజుల క్రితం హాట్ టాపిక్ గా మారింది. ఆయన పొలిటికల్ లీడర్ కాబట్టి సదరు మీడియా అడిగినట్టు ఉంది. సనాతన ధర్మంపై మీ అభిప్రాయం ఏంటని అడిగిన వెంటనే కమల్ రెస్పాండ్ అయ్యారు. తనకు ఎలాంటి అభిప్రాయం



లేదని, నా ధర్మం వేరని తెలిపారు. కానీ తన ధర్మం పాటించే వారే ఎక్కువ ఉన్నారని చెప్పుకొచ్చారు. అందువల్ల తానేం పట్టించుకోనని చెప్పారు. కానీ ఆయనది సనాతన ధర్మం పాటించే వంశమేనన్న విషయం తెలిసిందే. దీంతో అది అడగ్గా.. తనను తన నాన్న అలా పెంచలేదని చెప్పారు. ఇలాగే ఉండు అని చెప్పి ఉంటే అప్పుడు ఆలోచించే వాడినని అన్నారు. కానీ తాను స్వేచ్ఛగా పెరిగానని, అందుకే తన ధర్మం వేరని చెప్పారు. తనకు మిగతావన్నీ అనవసరమని చెప్పారు. ఇప్పుడు ఆ కామెంట్స్ ను మేకర్స్ తీసేశారు. దీంతో స్పందించడమెందుకు, అలా అనడమెందుకు.. ఇప్పుడు డిలీట్ చేయడమెందుకు అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# మంచు మనోజ్.. మోహన్ బాబు ఇచ్చిన ఆస్తి ఇదే!

టాలీవుడ్ హీరో మంచు మనోజ్ లాంగ్ గ్యాప్ తర్వాత ఇప్పుడు భైరవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఆ సినిమాతో ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తున్నారు. తన యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు. కమ్ బ్యాక్ ఇచ్చినట్లే కనిపిస్తున్నారు మంచు మనోజ్. అదే సమయంలో రీసెంట్ గా మేకర్స్.. క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆ సమయంలో మంచు మనోజ్ కూడా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు చెప్పారు. సినిమాలో మీ వాయిస్, డిక్షన్, మేనరిజం మోహన్ బాబుతో సిమిలర్ గా అనిపించింది! కావాలని చేశారా? లేకుంటే ఇన్ బిల్ట్ గా వచ్చిందా అనే ప్రశ్న మనోజ్ కు ఎదురైంది. దీంతో అది డీఎన్ ఏ అని మనోజ్ తెలిపారు. ఆయన (మోహన్ బాబు) దగ్గర నుంచి నాకు వచ్చిన ఆస్తి అని చెప్పారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. మనోజ్ కామెంట్ కూడా ట్రెండ్ అవుతోంది. కొంతకాలంగా మంచు ఫ్యామిలీలో వివిధ పరిణామాలు జరగ్గా.. ఆయన ఆన్సర్ ఆసక్తికరంగా ఉందనే చెప్పాలి. అయితే తనను అంతా ఎంతో గొప్పగా ఆదరించారని మనోజ్ చెప్పారు. ఆడియన్స్ కు థ్యాంక్స్ తెలిపారు. సినిమా స్టార్టింగ్ నుంచి తమ టీమ్ కు ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియాకు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్స్ కు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒశ్రీబనీ ముఖ్యంగా మళ్లీ ఆశీర్వదించిన సినీ కళామతల్లికి నమస్కరిస్తున్నట్లు వెల్లడించారు మనోజ్. సినిమాలో తన



ఇంట్రడక్షన్ కు వస్తున్న రెస్పాన్స్ కు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. అది ఒక స్పెషల్ ఫీలింగ్ అని తెలిపారు. సోషల్ మీడియాలో ఇప్పటికే అనేక మంది పోస్ట్ చేసిన వీడియోస్ చూశానని, చాలా హ్యాపీగా ఉందన్నారు. తాను సినిమాలో చేసి గజపతి క్యారెక్టర్ కు చాలా డెప్త్ ఉందని చెప్పారు మనోజ్. ముఖ్యంగా డబ్బింగ్ కోసం కష్టపడినంత ఏ సినిమాకు ఇప్పటి వరకు కష్టపడలేదని తెలిపారు. డైరెక్టర్ గారు చాలా పవర్‌ఫుల్ గా తన క్యారెక్టర్ డిజైన్ చేశారని కొనియాడారు. భైరవంతో ముగ్గురు హీరోలకు కూడా సమానంగా పేరు వచ్చిందని, ఆ క్రెడిట్ మాత్రం డైరెక్టర్ గారికే దక్కుతుందని మనోజ్ పేర్కొన్నారు.

# హీరోయిన్ గా మారిన సింగర్!

టాలీవుడ్ ప్రముఖ సింగర్ అదితి భావరాజు ఇప్పుడు హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న దండోరా సినిమాలో అదితి హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది. కలర్ ఫోటో, బెదురులంక సినిమాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ దండోరా సినిమాను రూపొందిస్తుండగా ఆ సినిమాతో అదితి భావరాజు హీరోయిన్ గా మారనుంది. అదితికి టాలీవుడ్ లో సింగర్ గా మంచి గుర్తింపు, పేరు ఉన్నాయి. అదితి గురించి చెప్పాలంటే నందమూరి బాలకృష్ణ అఖండ సినిమాలో జై బాలయ్య సాంగ్ పాడిన సింగర్ గా చెప్తే ఎవరైనా వెంటనే గుర్తు పట్టేస్తారు. అప్పటికే మంచి సింగర్ గా పేరు తెచ్చుకున్న అదితి, జై బాలయ్య సాంగ్ తో మరింత పాపులరైంది. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న దండోరా మూవీలో స్ట్రాంగ్ ఎమోషన్స్ తో పాటూ, మంచి కథాంశం, సమాజంలో కొనసాగుతున్న సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు డైరెక్టర్ మురళీ కాంత్. ఈ సినిమాలో శివాజీ, నందు, రవికృష్ణ, మనికా, మౌనికా రెడ్డి, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.





# ఎంగేజ్‌మెంట్ వార్తలపై శ్రీలీల క్లారిటీ



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల రీసెంట్ గా తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు రకరకాల చర్చలకు దారి తీశాయి. తాజాగా శ్రీలీలీ ఆ ఫోటోలకు క్లారిటీ ఇస్తూ నెట్టింట జరుగుతున్న డిస్కషన్స్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. నీలి రంగు చీరలో బుగ్గలపై పసుపు, తన చుట్టూ ఫ్యామిలీ మెంబర్స్ ఒక ప్లేట్ లో పసుపు, కుంకుమ పట్టుకుని ఉండటంతో శ్రీలీల ఎవరికీ చెప్పకుండా సైలెంట్ గా ఎంగేజ్‌మెంట్ చేసుకుందనుకున్నారంతా. దానికి తోడు ఆ ఫోటోలను షేర్ చేస్తూ శ్రీలీల బిగ్ డే, కమింగ్ సూన్ అంటూ పోస్ట్ చేయడంతో అమ్మడు ఓ ఇంటిది అయిపోతుందనుకున్నారంతా. అయితే ఇప్పుడు ఆ వార్తలకు చెక్ పెడుతూ ఓ వీడియోను శ్రీలీల పోస్ట్ చేసింది. ఆ వీడియోలో శ్రీలీల గ్రీన్ కలర్ పట్టు శారీలో పెళ్లి కూతురిలా ముస్తాబై కనిపించింది. పూర్వంలో మన ఇంట్లో పుట్టిన రోజులు ఇలానే జరుపుకునేవాళ్లం అంటూ వీడియోను షేర్ చేసింది. శ్రీలీల చెప్పినదాన్ని బట్టి చూస్తుంటే ఇదంతా శ్రీ లీల తల్లి ప్లాన్ చేసింది. జూన్ 14న శ్రీలీల బర్త్ డే జరుపుకోనుండగా, కూతురి ప్రీ బర్త్ డే సెలబ్రేషన్స్ ను ఇలా డిఫరెంట్ గా ప్లాన్ చేసింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**